http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 29 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# మా లక్ష్యం ఇదే..

## రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం



- న్యూయార్క్‌లో ఉన్న వాళ్లను ఫ్యూచర్ సిటీకి రప్పిస్తా
- పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..
- ఫ్యూచర్ సిటీపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారు
- ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు చాలామంది కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు
- చేయకూడని రాద్ధాంతాలు చేస్తున్నారు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారు
- గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు
- ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం

హైదరాబాద్

ఫ్యూచర్ సిటీపై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్–1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారని నొక్కిచెప్పారు. - మిగతా3లో




## 470 మంది పరిశీలకులు

- బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ
- ఎన్నికలు సజావుగా, నిష్పక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారు
- 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు
- అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించాం



## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్

- మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం
- భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి
- తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే



## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు

- అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు
- సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు
- హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి
- ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలి

హైదరాబాద్

బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం - మిగతా3లో

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది

- వరుస తొక్కిసలాట ఘటనలపై థరూర్
- దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయి
- భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలి





## అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

- స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు
- కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగింది
- ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలి

## కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే


- తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులు పంచారు..
- అందుకే అచ్చంపేటలో కాంగ్రెస్ బాకీ కార్డు పంచబోతున్నాం.
- ఆరు గ్యారెంటీలు అన్నాడు.. ఎన్నో కథలు చెప్పిండు..
- ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పొంకనాలు కొట్టిండు..
- తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే.. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కొత్త నవోదయ స్కూల్ ఇవ్వలేదు.

అచ్చంపేట

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెలరేగిపోయారు. ఆయన నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ సెటైర్లు వేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన జన గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నల్లమల పులి కాదు నల్లమల గుంట నక్క అచ్చంపేట నుండి పారిపోయి కొడంగల్ వచ్చిందని అక్కడి ప్రజలు చెప్తున్నారు. ఈసారి మేము కొడంగల్‌లో తరిమిస్తే ఆ గుంట నక్క ఎటు పోతుందో అని కొడంగల్ ప్రజలు అంటున్నారు. నల్లమల గుంట నక్క అని ఆయనను ఉట్టిగనే అనట్లేదు.. ఎందుకంటే ఓటేస్తే - మిగతా3లో



# మళ్లీ సస్పెన్స్ !




- స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నట్టా.. లేనట్టా..?
- స్థానిక సమరానికి సై అంటోంది రేవంత్ ప్రభుత్వం...!
- ఇటు ఎన్నికలు నిర్వహించేందుకు తాము సిద్ధమేనంటోంది ఎన్నికల సంఘం.
- అయినా లోకల్ బాడీ ఎలక్షన్స్ గాల్లో దీపమేనా..?
- రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు..
- ఎన్నికలను కావాలంటే వాయిదా వేసుకోమడనడం దేనికి సంకేతం..?
- మొన్నటిదాకా ఇదిగో నోటిఫికేషన్ అదిగో నోటిఫికేషన్ అంటూ ప్రచారం జరిగింది
- ఇప్పుడేమో కావాలంటే ఎన్నికలు వాయిదా వేసుకోవచ్చని హైకోర్టు సలహా

హైదరాబాద్

స్థానిక సమరానికి సై అంటోంది రేవంత్ ప్రభుత్వం! ఇటు ఎన్నికలు నిర్వహించేందుకు తాము సిద్ధమేనంటోంది ఎన్నికల సంఘం. అయినా లోకల్ బాడీ ఎలక్షన్స్ గాల్లో దీపమేనా..? రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్నికలను కావాలంటే వాయిదా వేసుకోమడనడం దేనికి సంకేతం..? ఇప్పుడివే ప్రశ్నలు చర్చనీయాంశమయ్యాయి.. తెలంగాణ ప్రజానీకాన్ని సస్పెన్స్‌లో పడేశాయి..! మాట తప్పేదేలేదు..! మడమ తిప్పేదేలేదు..! బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సమరానికి వెళ్తాం.. సత్తా ఏంటో చూపిస్తామంటూ మాంచి దూకుడు మీదుంది రేవంత్ ప్రభుత్వం. అన్నట్లుగానే రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం సీలింగ్ ఎత్తేయడమే కాదు రిజర్వేషన్ల అమలుకు జీవో కూడా జారీ చేసింది. ఇటు స్టేట్ ఎలక్షన్ కమిషన్ - మిగతా3లో




## 'నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది'

- ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుంది
- తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుంది
- బీహార్ ఎన్నికలపై ప్రశాంత్‌కిషోర్

## తెలంగాణ గ్రూప్-2 ఫలితాలు విడుదల




- 783 పోస్టులకు 782మంది ఎంపిక
- గ్రూప్–2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్

తెలంగాణలో గ్రూప్–2 ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం (సెప్టెంబర్28) మధ్యాహ్నం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. 783 పోస్టులకు 782మంది ఎంపికయ్యారు. ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదు. గ్రూప్–2 అబ్బాయిలలో 1.హర్ష వర్ధన్, 2.సచిన్, 3.మనోహర్ రామ్, 4.శ్రీరామ మధు, 5.ప్రితం రెడ్డి టాపర్స్‌లో నిలవగా.. అమ్మాయిలలో 1.వినిషా రెడ్డి, 2.సుస్మిత, 3.శ్రీవేణి, - మిగతా3లో

# అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

**ఇంటర్నెట్ డెస్క్:** 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ కార్యక్రమంలో ఆదివారం మోదీ మాట్లాడుతూ.. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి.. ధరించాలని కోరారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారన్నారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించిన ప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని అన్నారు. ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలన్నారు.

**భారత పుత్రికలు ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలరు..**

భారత నావికాదళానికి చెందిన ఇద్దరు అధికారిణులు, లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపల ధైర్య సాహసాలను ప్రధాని మోదీ ప్రశంసించారు. సముద్ర గర్భంలో వారు చూపుతున్న తెగువను కొనియాడారు. భారత పుత్రికలు కఠినమైన పరిస్థితులను సైతం సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారన్నారు. మన్‌కీ బాత్‌లో భాగంగా వారిరువురితో ఫోన్‌లో సంభాషించారు.

**భగత్ సింగ్, లతా మంగేష్కర్‌లకు నివాళి..**

స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ భారతరత్న, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ ల జయంతి సందర్భంగా ప్రధాని మోదీ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ



స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ఉరికంబం ఎక్కారని..దానికి ముందు ఆయన ఆంగ్లేయులకు లేఖ రాశారని అన్నారు. ఇందులో తమను ఉరి కంబాలకు బదులు తూటాలతో చంపాలని భగత్‌సింగ్ కోరినట్లు తెలిపారు. ఆ లేఖ ఆయన సాహసానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భగత్ సింగ్ ఎప్పుడూ ముందుండే వారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయన్నారు. భారతీయ సంస్కృతి, సంగీతంపై ఆసక్తి ఉన్న ఎవరైనా ఆమె పాటలను విని మంత్రముగ్ధులైపోతారని కొనియాడారు.

**ఛత్ పూజకు యునెస్కో గుర్తింపు: ప్రధాని మోదీ**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు (సెప్టెంబర్ 28) తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. ముందుగా ఆయన స్వాంతత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు నివాళులర్పించారు. భగత్ సింగ్ ప్రతి భారతీయునికి, ముఖ్యంగా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఉరి తీయడానికి ముందు భగత్ సింగ్.. బ్రిటిష్ వారికి ఒక లేఖ రాశారు. 'నన్ను, నా సహచరులను యుద్ధ ఖైదీలుగా చూడాలని నేను కోరుకుంటున్నాను. అందుకే ఉరితీయడంతో కాకుండా నేరుగా కాల్చి చంపడం ద్వారా మా ప్రాణాలను తీయాలి' అని ఆయన కోరారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. లతా మంగేష్కర్ జయంతి కూడా ఈ రోజే కావడంతో ప్రధానమంత్రి ఆమెను స్మరించుకున్నారు. ఆమె పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని అన్నారు. లతా దీదీకి హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఆమె ప్రతి సంవత్సరం తప్పకుండా నాకు రాఖీ పంపేదని ?ప్రధాని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోదీ లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపతో సంభాషించారు. ఈ ఇద్దరు ధైర్యవంతులైన అధికారులను ప్రజలకు పరిచయం చేయాలనుకుంటున్నానని అన్నారు. ఛత్ పూజను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఛత్ పూజ సూర్య దేవునికి సంబంధించిన పూజ. భక్తులు అస్తమించే సూర్యుని ముందు ప్రార్థనలు చేస్తారని ప్రధాని వివరించారు. ఈ పండుగ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందన్నారు. ఛత్ పూజ దీపావళి తర్వాత వచ్చే ముఖ్యమైన పండుగ. భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా, కోల్‌కతా దుర్గా పూజ కూడా యునెస్కో జాబితాలో భాగమైంది. మన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తే, ప్రపంచం కూడా వాటి గురించి తెలుసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న కొన్ని ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో దేశ ప్రజలలో ఖాదీపై ఆకర్షణ గణనీయంగా పెరిగిందన్నారు. మన చేనేత, హస్తకళల రంగం కూడా గణనీయమైన మార్పులను చూస్తోందన్నారు. ఇదే కార్యక్రమంలో 100 ఏళ్ల ఆర్‌ఎస్‌ఎస్ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. త్యాగం, సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ సంఘ్‌కున్న నిజమైన బలమని ప్రధాని అన్నారు. లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులు తమ ప్రతి ప్రయత్నంలో దేశం ముందు అనే స్ఫూర్తితో ముందడుగు వేస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## కరూర్ తొక్కిసలాటలో కుట్ర కోణం..

# మద్రాస్ హైకోర్టుకు టీవీకే

తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లాలో టీవీకే ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట అంశం రాజకీయరంగు పులుముకుంది. ఈ తొక్కిసలాట వెనుక కుట్ర కోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలని టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది. ర్యాలీ జరుగుతుండగా కొందరు రాళ్లు రువ్వారని, ఆ వెంటనే పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని, దాంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని టీవీకే కోర్టుకు తెలిపింది. ఆ గందరగోళ పరిస్థితుల్లోనే తొక్కిసలాట చోటుచేసుకుందని ఆరోపించింది. అందుకే ఘటనపై స్వతంత్ర దర్యాప్తు కోరుతున్నామని సోమవారం మద్రాస్ హైకోర్టులోని మధురై బెంచ్‌లో టీవీకే పిటిషన్ వేసింది. ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరామని టీవీకే న్యాయవాది అరివళగన్ ఓ వార్తా సంస్థకు చెప్పారు. ఘటనలో కుట్ర కోణం ఉందనేందుకు స్థానిక ప్రజల నుంచి తమకు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పారు. అందుకు సంబంధించి కొన్ని సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నట్లు తెలిపారు. టీవీకే ర్యాలీలో నిబంధనలను ఉల్లంఘించారంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను అరివళగన్ తోసిపుచ్చారు. గత రెండు నెలలుగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించగా.. ఎక్కడా ఇలాంటి ఘటన చోటుచేసుకోలేదన్నారు. కానీ కరూర్‌లోనే తొక్కిసలాట జరగడంపై సందేహాలు ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ తొక్కిసలాటలో 39 మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికిపైగా గాయపడ్డారు.

**కరూర్ కన్నీరు.. హృదయవిదారక దృశ్యాలు**

ఊపిరి సలపని పరిస్థితుల్లో ప్రాణాల కోసం పాకులాడిన





యువత.. చేతులు జోడించి ప్రాణభిక్ష కోరుతూ అర్థించిన వృద్ధురాలు.. తన బిడ్డ కనిపించడం లేదంటూ ఓ తల్లి పడ్డ ఆవేదన.. ఆ పక్కనే పడి ఉన్న ఓ చిన్నారి మృతదేహం.. ఇవన్నీ ఇప్పుడు కరూర్ విషాదాన్ని ప్రపంచానికి చూపిస్తున్నాయి. కరూర్ వెలుచామైపురం టీవీకే ర్యాలీలో ఘోర విషాదం.. 39 మందిని బలిగింది. అనుమతించిన దానికంటే రెట్టింపు సంఖ్యల్లో జనం హాజరు కావడం, వాళ్లను పోలీసులు అదుపు చేయలేకపోవడం, ఆంబులెన్స్‌లకు దారి ఇచ్చే క్రమంలో తొక్కిసలాట జరిగిందని స్పష్టమవుతోంది. ఈ ఘటనకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అటు టీవీకే పరిహారాలు ప్రకటించాయి. న్యాయపరమైన విచారణ జరుగుతోంది. అదే సమయంలో.. ఈ ఘటనకు సంబంధించిన ఘటన హృదయ విదారక దృశ్యాలు ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. చెల్లా చెదురైన చెప్పులు, టీవీకే జెండాలు అక్కడి పరిస్థితి తీవ్రతను అద్ధం పడుతున్నాయి. పరామర్శకు వచ్చిన నేతలకు తన రెండేళ్ల బిడ్డ విగతజీవిగా మారిందని చూపిస్తూ ఓ తండ్రి పెట్టిన రోదన అక్కడున్నవారిని కంటతడి పెట్టించింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

## గాజాలో 66 వేలు దాటిన మృతుల సంఖ్య



దాదాపు రెండేళ్లుగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం జరుగుతోంది. అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు ఎదురవుతున్నప్పటికీ హమాస్ రెబెల్స్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపడం లేదు. ఈ దాడువల్ల గాజాలో మృతుల సంఖ్య 66 వేలు దాటింది. దాదాపు 1.68 లక్షల మంది గాయపడ్డారు. గాజా ఆరోగ్య శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో దాదాపు సగం మంది మహిళలు, చిన్నారులేనని అంచనా వేసింది. శిథిలాల కింద వేల మంది చిక్కుకున్నట్లు భావిస్తోంది. గత 24 గంటల్లోనే 79 మంది మరణించినట్లు తెలిపింది. అయితే మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు ఎందరు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదని పేర్కొంది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు మెరుపుదాడులకు పాల్పడటంతో.. హమాస్ నెట్‌వర్క్ అంతమే లక్ష్యంగా అప్పటి నుంచి ఇజ్రాయెల్ గాజాపై విరుచుకుపడుతోంది. ఫలితంగా గాజా జనాభాలో దాదాపు 90 శాతం మంది నిరాశ్రయులయ్యారు. మరణాలతోపాటు పెద్దఎత్తున విధ్వంసం, మానవతా సంక్షోభం, కరవుతో పరిస్థితులు దుర్భరంగా మారాయి. కొన్నిరోజులుగా గాజా సిటీ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేసింది. మరోవైపు ప్రపంచ దేశాలు నెతన్యాహు సర్కారు తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. కాగా ఇటీవల ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి.

## భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా



**ఇంటర్నెట్‌డెస్క్:** ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కు ఆయన హాజరయ్యారు. అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది



**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్‌లో సినీనటుడు, టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట లో 39మంది ప్రాణాలు కోల్పోవడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విచారం వ్యక్తం చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడాన్ని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలని అన్నారు. ప్రముఖులు నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాలకు కఠిన నియమాలను, భద్రతా ప్రోటోకాల్‌లను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మన దేశంలో జనసమూహ నిర్వహణను అమలు చేయడంలోనే ఏదో తప్పు జరుగుతోందని..అందువల్లే ప్రతి ఏడాది ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. సాధారణ ప్రజల భద్రత, ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని.. జాతీయ స్థాయిలో ఇటువంటి సభలు, సమావేశాల ఏర్పాటుకు కఠిన నిబంధనలు రూపొందించాలని కోరారు. తమిళనాడు కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ జరిగిన తొక్కిసలాటలో 40 మంది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో విజయ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, గాయపడినవారికి రూ.లక్ష పరిహారం అందిస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు.

## నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది




పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ టాప్‌లో లేదా అట్టడుగున ఉంటుందని జన్ సూరజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ తెలిపారు. జేడీ(యూ) 25 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని, బీజేపీ కూడా ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుందని అంచనా వేశారు. తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదని స్పష్టం చేశారు. తన పార్టీ అగ్రస్థానంలో లేదా దిగువన ఉంటుందని అన్నారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్నది నాలుగు లేదా ఐదు రోజుల్లో తాను నిర్ణయిస్తానని ఎన్నికల వ్యూహకర్తగా, సలహాదారుగా పనిచేసి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే తన కుటుంబంలో ఎవరూ ఎన్నికల్లో పోటీ చేయబోరని స్పష్టం చేశారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. జేడీ(యూ) నేత, బీహార్ మంత్రి అశోక్ చౌదరికి పరువు నష్టం నోటీసు పంపుతానని తెలిపారు. రూ. 200 కోట్ల అవినీతికి ఆయన పాల్పడినట్లు ఆరోపించారు. కోట్ల విలువైన ఆ భూమిని తన పీఏ పేరుతో ఆయన ఎందుకు కొన్నారు? అని ప్రశ్నించారు. త్వరలోనే నలుగురు లేదా ఐదుగురు ప్రముఖ నేతల గుట్టు బయటపెడతానని ఆయన అన్నారు.

## 470 మంది పరిశీలకులు

**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు బీహార్‌లోని నియోజకవర్గాలతో పాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్) ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), దంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో మోహరిస్తారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికిప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది. రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ ఈసీ పర్యవేక్షణ, క్రమశిక్షణ కింద వీరు పనిచేస్తారని వివరించింది.

## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్..

**రాయపూర్ :** ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లా దుమార్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి ఆదివారం భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపైకి కాల్పులు ప్రారంభించారు. ఈ వెంటనే భద్రతా దళాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరు వైపులా హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు ముందుకు వెళ్లాయి. ఈ కాల్పులు జరిగిన ప్రాంతంలో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఈ సంఘటన స్థలంలో కొన్ని ఆయుధాలను సైతం భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ తర్వాత ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కుంబింగ్ ఆపరేషన్‌ను భద్రతా దళాలు చేపట్టాయి. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. దీంతో మావోయిస్టుల్లో పలువురు అగ్రనేతలు సైతం వివిధ సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నెలకొరిగారు. అలాగే వందల మంది మావోయిస్టులు మరణించారు. ఇక పలువురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రం మహారాష్ట్ర, జార?ండ్‌లలో సైతం అడపాదడపా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్న విషయం విదితమే.

# మా లక్ష్యం ఇదే..

-మొదటిపేజీ తరువాయి

అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయని గుర్తుచేశారు. గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పుకొచ్చారు. ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి**

'మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత అనుభవాలు పునాది కావాలి. భూముల విలువ నాకు తెలుసు. నేను ఎవరికీ అన్యాయం చేయను. చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కరించుకుందాం. ఫ్యూచర్ సిటీకి స్థానికులు సహకరించాలి. ఇంకెన్నాళ్లు న్యూయార్క్,



టోక్యో నగరాలంటూ మాట్లాడుకుందాం. ఎందుకు మనమే ఫ్యూచర్ సిటీ నిర్మించుకోవద్దు. నాకు పదేళ్లు అవకాశం ఇవ్వండి. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చేస్తాం. బుల్లెట్ రైలు వచ్చేలా కేంద్రాన్ని ఒప్పించాం. ఫ్యూచర్ సిటీ మన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసం అని సీఎం రేవంత్ అన్నారు.

**మా లక్ష్యం ఇదే..**

'రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తాం. ప్రపంచంలో ఎవరూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబుకు సూచన చేస్తున్నాను. 2026 డిసెంబర్‌లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ నుంచి బందరుపోర్ట్ వరకు అమరావతి మీదుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సీఎం రోడ్డు మంజూరు చేయించారు. ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు వరకు రోడ్డు నిర్మాణం చేయనున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి అభివృద్ధి పనులు ఫ్యూచర్ సిటీ లో జరగనున్నాయి. భవిష్యత్ లో ఫ్యూచర్ సిటీ ప్రపంచానికి తలమానికం కానుంది. రేవంత్ రెడ్డి సంకల్పం త్వరితగతిన పూర్తికావాలని కోరుకుంటున్నా అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేసుకున్నాం. ప్రణాళిక బద్ధమైన నగరంగా చండీఘడ్ నిర్మించారు. అదే తరహాలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తున్నాం. వాణిజ్యం, వ్యాపారం చేసే వారికి అనుకూలంగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం. స్పోర్ట్స్ క్యాపిటల్ చేసే విధంగా క్రీడా విశ్వవిద్యాలయం అందేలా చర్యలు చేపడతాం. జీరో పొల్యూటెడ్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. భారత్ ఫ్యూచర్ సిటీ గా రూపుదిద్దడానికి స్థానికులు భాగస్వాములు కావాలని కోరుతున్నా అని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మళ్లీ సస్పెన్స్!




-మొదటిపేజీ తరువాయి

సైతం ఎన్నికల నిర్వహణకు ఉవ్విళ్లూరుతోంది. ఏ క్షణంలోనైనా ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందన్న సంకేతాలిస్తోంది. ఇలా లోకల్ వార్‌పై రోజుకో అప్‌డేట్ వస్తుండగా ఉన్నట్టుండి బిగ్ ట్విస్ట్ వచ్చి పడింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించిన తీరు చర్చనీయాంశమైంది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు..? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా..? అంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టులో మరోసారి సవాల్ చేశారు రెడ్డి జాగృతి మాధవరెడ్డి. జీవోను రద్దు చేయాల్సిందేనంటూ ఆయన తరుపు లాయర్ వాదనలు వాదించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు. ఇటు ప్రభుత్వ తరుపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్.. బీసీలకు న్యాయం చేసేందుకే జీవో ఇచ్చామని కోర్టుకు తెలిపారు. రిజర్వేషన్లపై గతంలో పలు కోర్టుల నిర్ణయాలను హైకోర్టులో ప్రస్తావించారు. వెకేషన్ బెంచ్ కాకుండా రెగ్యులర్ బెంచ్‌లో విచారించాలని కోర్టును కోరారు ఏజీ. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశిందన్న విషయాన్ని లేవనెత్తారు. ఇక ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదంది. అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా ఇచ్చింది. దీనిపై స్పందించిన ఏజీ ప్రభుత్వ నిర్ణయానికి రెండ్రోజుల సమయం కావాలన్నారు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడ్గగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ రిప్లై ఇచ్చింది. ఒకవేళ నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. మొన్నటిదాకా ఇదిగో నోటిఫికేషన్ అదిగో నోటిఫికేషన్ అంటూ ప్రచారం జరిగింది. ఇప్పుడేమో కావాలంటే ఎన్నికలు వాయిదా వేసుకోవచ్చని హైకోర్టు సలహా ఇస్తోంది. అంతేకాదు ప్రభుత్వ నిర్ణయానికి రెండ్రోజుల సమయాన్ని కేటాయించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలపై సస్పెన్స్ నెలకొంది. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది? ఈసీ ఎలా ముందుకెళ్లనుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి

**దేశంలో రెండో గ్రామం**

**దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం**



సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజక వర్గం పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామం ఉంది. దేశంలో రెండో గ్రామంగా, దక్షిణ భారతదేశంలో మొదటి గ్రామంగా తీర్చిదిద్దుటకు చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. %ు+ =జుణజూ% ద్వారా రూ 10.53 కోట్లతో 514 ఇండ్లతో , పాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి ఇంటికి 3 %ఖఔ% స్థాపిత సామర్థ్యంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు. అలాగే 60 %ఖఔ% సామర్థ్యం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు. మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 1,500 %ఖఔ% ఉన్నది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర విద్యుత్ పరికరాలు బిగించనున్నట్లు %ు+ =జుణజూ% ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె. మనోహర్ రెడ్డి తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామం సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 10.53 కోట్లు . అందులో రూ. 7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ కు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ. 3.56 కోట్లు , %వీ/ం ్రాతీవఎఅవతీ జుఅవతీస్త్రఅవం% కంపెనీ నుండి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) నిధుల నుండి రూ 4.092 కోట్లు భరించారు. మరో రూ 2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు. ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.(ప్రతి %ఖఔ% కు 120 యూనిట్స్ అవుతుంది) ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను , ఇంటి వినియోగానికి పోగా,మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. గ్రిడ్ కు పంపే విద్యుత్ యూనిట్ కు రూ 5.25 చొప్పున చెల్లించుటకు లబ్ధిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకున్నది. సెప్టెంబర్ నెలలో విద్యుత్ గ్రిడ్ కు గ్రామం మొత్తం నుండి సుమారు ఒక లక్ష యూనిట్స్ విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ 5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించారు.

## కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే

-మొదటిపేజీ తరువాయి

రుణమాఫీ చేస్తా.. ఉరికి ఉరికి తెచ్చుకోండి అన్నాడు. కానీ ఇంత వరకు పూర్తిస్థాయిలో కాలేదు రుణమాఫీ. ఆరు గ్యారెంటీలు అన్నాడు.. ఎన్నో కథలు చెప్పిండు.. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పొంకనాలు కొట్టిండు.. అఖరికి కొండారెడ్డి పల్లెలో కూడా పెన్షన్లు రాలేదు. అత్తకు 4 వేలు, కోడలికి 2,300 ఇవ్వలేదు. 2 వేల పెన్షన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు. 18 ఏండ్లు నిండిన వారికి నెలకు రెండున్నర వేలు ఇస్తా అన్నాడు. ఇవ్వలేదు. అందుకే ఆయనను గుంట నక్క అనాల్సి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులు పంచారు.. అందుకే అచ్చంపేటలో కాంగ్రెస్ బాకీ కార్డు పంచబోతున్నాం. ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి 55 వేలు బాకీ, కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ లక్ష రూపాయాలు ఇస్తున్నడు.. నేను దాని మీదకెల్లి తులం బంగారం ఇస్తా అన్నాడు.. ఇప్పటి వరకు 8 లక్షల పెళ్లిల్లు అయ్యాయి. మరి 8 లక్షల తులాల బంగారం అడుగుదాం. వికలాంగుల పెన్షన్ల కింద ఒక్కొక్కరికి 44 వేలు బాకీ ఉన్నాడు. ఈ బాకీ కార్డు గ్రామగ్రామానికి గడప గడపకు పోవాలి.. ఈ బాకీ కార్డే బ్రహ్మాస్త్రం కావాలి. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు నిలదీయాలి కాంగ్రెసోళ్లను. ఓటుకు ఎంతిస్తే అంత తీసుకోండి.. బాకీ కార్డు ముందర పెట్టి నిలదీయండి అని కేటీఆర్ సూచించారు.

**కాంగ్రెస్–బీజేపీ దొందూ దొందే**

కాంగ్రెస్–బీజేపీ దొందూ దొందే.. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్, బీజేపీల జాయింట్ వెంచర్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరూ కలిసే తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జనగర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే.. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కొత్త నవోదయ స్కూల్ ఇవ్వలేదు. నాగర్‌కర్నూల్ జిల్లాకు నవోదయ స్కూల్ రాలేదు. కాంగ్రెస్, బీజేపీ 12 ఏండ్లుగా సతాయిస్తు వస్తున్నాయి. ఒక గుడికి పైసలు ఇవ్వలేదు.. ఒక బడికి పైసలు ఇవ్వలేదు. కాంగ్రెస్ బీజేపీ దొందూ దొందే.. ఇద్దరూ కలిసి తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా మనల్ని ఎదుర్కొలేకనే కేసీఆర్‌ను అప్రతిష్టపాలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇద్దరు కలిసి ఉన్నారని ఎందుకు అంటున్నానంటే.. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్స్ జరిగాయి ఏడాది క్రితం. ఇంట్లోకి మెషీన్లు పోతున్నాయి.. గుట్టలు గుట్టలుగా పైసలు ఉన్నాయని వార్తలు వచ్చాయి.. ఏడాది అయినా మంత్రి, ఈడీ నోరు విప్పడం లేదు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా మాట్లాడం లేదు. ఇద్దరు కలిసిమెలిసి అండర్ స్టాండింగ్‌లో పని చేసుకుంటున్నారు. అందుకే గుర్తు పెట్టుకోండి. ఇక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నడుపుతున్న ప్రభుత్వం తప్ప ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాబట్టి రెండు పార్టీలను బొందపెట్టేందుకు అచ్చంపేటలోనే బ్రహ్మాండమైన అవకాశం ఉంది.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు సత్తా చూపిస్తారని ఆశిస్తున్నాను అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## తెలంగాణ గ్రూప్-2 ఫలితాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

4.శ్రీలత, 5.స్నేహ నిలిచారు.

గ్రూప్–2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు... దాదాపు నెలరోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించింది. 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షలు దాదాపు మూడుసార్లు వాయిదా పడ్డాయి. చివరకు గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో.. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 1,368 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించింది. ఆ పరీక్షా ఫలితాలు కొద్ది సేపటి క్రితం విడుదలయ్యాయి.

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్‌ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ శనివారం నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని అధికారులు వివరించారు.

## దసరా రద్దీ.. కిటకిటలాడుతున్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు



**హైదరాబాద్:** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన బస్టాండ్లు అన్నీ రద్దీగా మారాయి. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. మరోపక్క సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దక్షిణ మధ్య రైల్వే 2వేలకు పైగా ప్రత్యేక రైళ్లను, టీజీఎస్‌ఆర్టీసీ 7,754 ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. అయినప్పటికీ... ఏమాత్రం సరిపోవడంలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ప్రధాన బస్టాప్‌లు కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు వెళ్లే బస్సులు అత్యంత రద్దీగా మారిపోయాయి. జేబీఎస్ బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. ప్రత్యేక బస్సుల్లో అదనంగా 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది. దసరా, దీపావళి పండుగల సందర్భంగా రైలు ప్రయాణాలు భారీగా పెరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన వాళ్లు...పండుగలను జరుపుకొనేందుకు సొంతూళ్లకు వెళ్తున్నారు. దీంతో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్లు రద్దీగా మారిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే 2 వేలకు పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

## సంపాదకీయం

# లేహ్ లో ఏం జరుగుతోంది

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్‌ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు."ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు" అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది."సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు 'ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు' అన్నారు."ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు" అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, "ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు" అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు."తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు""చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం" అని జనరల్ హుడా వివరించారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం" అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే."మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్దాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు."దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరగలేదు. వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు" అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడాన్ని సోనమ్ వాంగ్‌చుక్ కూడా సమర్థిస్తున్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది కాబట్టి దాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట్లో లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ ఇవ్వాలని కోరుకుందని, కానీ ఆ తర్వాత పారిశ్రామిక లాబీ ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుందని సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. ఇప్పుడు ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు భూమి లభిస్తోందని వాంగ్‌చుక్ ఆరోపించారులేహ్‌లో హృదయాన్ని కలిచివేసే ఘటనలు జరిగాయని, ఇవన్నీ స్వచ్ఛందంగా జరిగినవి కావని, వీటన్నింటి వెనుక ఒక కుట్ర ఉందని లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా అన్నారు."ఇక్కడి వాతావరణాన్ని చెడగొట్టే వారిని మేం వదిలిపెట్టం" అని హెచ్చరించారు.లద్దాఖ్‌లో 1989 ఆగస్టు 27న ఒక పెద్ద హింస జరిగిందని, అప్పుడు కేంద్ర పాలిత ప్రాంతం హోదాను డిమాండ్ చేస్తూ నిరసనలు జరిగిన సమయంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించారని ఆయన గుర్తు చేశారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ కోసం డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్ష ప్రారంభించారు. లేహ్, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌తో చర్చలు జరుపుతున్నాం. ఈ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిల్లో కొన్ని చక్కటి ఫలితాలు కూడా వచ్చాయి" అని తెలిపింది.

# ప్రాణాంతకం జలభీతి వ్యాధి

రాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి, ఇది వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది. ర్యాబీస్ వ్యాధిని వ్యాపింపజేయు అనేక వాహకాలు ఉన్నాయి. ఎక్కువ గా కుక్కలు మరియు గబ్బిలా లు. వైరస్ ఒక కాటు ద్వారా లేదా వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ఒక గాయం కలిగిన చోట తాకినా సంక్రమిం చ వచ్చు. ఒకసారి సంక్రమించి నప్పుడు, వైరస్ శరీరంలో ప్రవేశిస్తుంది మరియు నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుంది మరియు సరియైన చికిత్స చేయకపోతే చివరకు మరణానికి దారి తీస్తుంది. ర్యాబీస్‌లో రెండు రకాల ఉన్నాయి -అధిక కోపం మరియు పక్షవాతం. ర్యాబీస్ యొక్క ప్రధాన లక్షణాలు కాంతి కి తట్టుకోలేక పోవడం, నొప్పి, కండరాల స్పందనలు, చొంగ కార్చడం (అధిక - లాలాజలం, నీటిని చూసి భయపడటం. వ్యాధి యొక్క తదుపరి దశలలో, పక్షవాతం, కోమా సాధారణంగా సంభవిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో రాబిస్ ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మిగిలి పోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 18 నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధులలో ఇది ఒకటిగా జాబితా చేయబడింది. రాబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంతకం. ఇది ఏదైనా వ్యాధి యొక్క అత్యధిక మరణాల రేటులో ఒకటి. ఏదేమైనా, రాబిస్ 100% నివారించ దగినది. క్రూరమైన కుక్క కాటు వలన సంభవించే మానవ మరణాల లో 99% పైగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగుతున్నాయి. రాబిస్ గురించి ప్రపంచ అవగాహన పెంచడానికి, ప్రమాదంలో ఉన్న వర్గాలలో వ్యాధిని ఎలా నివారించాలో సమాచారం అందించడానికి మరియు రాబిస్ నియంత్రణలో పెరిగిన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి 2007 లో ప్రపంచ రాబిస్ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. ఇది ఏటా సెప్టెంబర్ 28 న జరుగుతుంది. అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థలు, విద్యావేత్తలు, ఎన్జిఓలు మరియు వ్యాక్సిన్ తయారీదారుల నెట్వర్క్ 2011 లో చేసిన సమీక్షలో రాబిస్ నివారణకు సహాయ పడటా నికి, ప్రమాదకర వర్గాలను లక్ష్యంగా చేసుకుని, జంతు ఆరోగ్య కార్యకర్తలు, ప్రజారోగ్య అభ్యాసకులు, ప్రభుత్వాలు, ముఖ్య అభిప్రాయ నాయకులు ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని ఉపయోగకరమైన సాధనంగా గుర్తించారు. మొదటి రాబిస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త మరియు మైక్రోబయాలజిస్ట్ లూయిస్ పాశ్చర్ మరణించిన సందర్భాన్ని సెప్టెంబర్ 28 కూడా సూచిస్తుంది. 59,000 మంది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా వ్యాధి మరణి స్తున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ , యునై టెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యుఎస్డిఎ)తో సహా ప్రధాన ఆరోగ్య సంస్థలు, ప్రపం చ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యాని మల్ హెల్త్, ఐక్యరాజ్య సమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ, 2030 నాటికి కుక్కల ద్వారా వ్యాపించే రాబిస్ నుండి మానవ మరణాలను తొలగిస్తా మని ప్రతిజ్ఞ చేశారు. రేబీస్ ను పిచ్చికుక్క వ్యాధి, జలభీతి వ్యాధి అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగు బంట్లు, కోతులు, తదితర కార్నివరస్ తదితర జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తి చెందును. జంతువులలో నైనా, మనుషులలో నైనా ఈ వ్యాధి కనిపిస్తే చని పోవడము తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే



టీకాలు (వ్యాక్షిన్) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము.రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్-సెఫలైటిస్' అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలుగజే యును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్-సెఫలైటిస్ లక్షణాలు కనిపించ వచ్చును. హెర్పీస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బో వైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్ష్ టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని లేబొరేటరీ పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి. ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపిం చును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా ట్రాన్స్ - ప్లాంటేషన్, ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది. జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్-వైరస్ బాహ్య నాడీ మండలము ద్వారా కేంద్రనాడీ మండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగ జేయును. ఇలా జరుగ డానికి పట్టే కాలము 9 రోజుల నుండి 90 రోజులలో జరుగును, దీనినే ఇంకుబేషన్ కాలము అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశ ముంది. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము, భయంకర మైన చూపు, తనదైన లోకములో విహరించ డం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేక పోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయ పడడం. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి పోయి చని పోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చని పోవును. ఒక వేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చి వాడుగా బ్రతుకును. మనుషుల లోను, జంతువుల లోను ఈ వ్యాధి రాకుండా టీకా మందు వేసుకొని కాపాడు కోవచ్చు. 1885 లో లూయిస్ పాచ్చర్, ఇమిలె రౌక్స్ ఈ వాక్షిన్ ని కనుగొన్నారు. దీనిని ా=ఎ(ూాత్అ ఞఎఅం ఋఎఎఅఅవ) అంటాము. దీనిని మొదట 9 సంవత్సరాల బాలుని (జోసెఫ్ మైస్టర్) పై 1885 జూలై 06 లో ఉపయోగించారు. రేబిస్ వైరస్ క్రిములను జంతువుల (గొర్రె) మెదడు కణాలలో ప్రయోగ శాలలో పెంచి వాటిని నిర్జీవము చేసి శుద్ధిచేసి తగినటువంటి ద్రావకములో నిలువచేసి సుబ్కుటేనియస్ గా ఇంజక్షన్ చేస్తారు. ఈ పాత వాక్షిన్ వల్ల పోస్టు వాక్షినేషన్ ఎన్కెఫలైటిస్ అనే సీడు ఎఫక్ట్ ఊన్నందున రాను రాను హూమన్ డిప్లోయిడ్ సెల్ వాక్షిన్ 1967 లో తయారవడం మొదలైనది. తరువాత చిక్ ఎంబ్రియో, డక్ ఎంబ్రియో, ఆ తరువాత వెరో సెల్ కల్చర్ ద్వారా కోతి మూత్రపిండాల కణాల కల్చర్ ద్వార, పూరిఫైడ్ వెరోసెల్ రేబిస్ - వాక్షిన్ తయారవుతుంది. ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపే వారు, పశు వైద్యులకు, పశు వైద్య సిబ్బందికి, జంతు ప్రదర్శన శాలలో పనిచేసే వారికి రేబిస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్షిన్ 1వ,7వ,14వ రోజులలో 3 వాక్షిన్లు తీసుకొని, ప్రతి సంవత్సరము 1 డోసు బూస్టర్ డొసుగా తీసుకోవాలి. ఇలా చేయడం వలన ఎటు వంటి ప్రమాదము ఉండదు. ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు మైల్డ్, మోడరేట్, సివియర్. ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయ కూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కార ముంటుంది. రోజూ క్లీనింగ్ చేసుకోవడం మంచిది. సివియర్ కాటు అయితే గాయము చుట్టూ పాసివ్ వాక్షిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి.

# ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ డెఫ్ పీపుల్

ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ చివరి వారం, అనగా 22 నుంచి 28 సెప్టెంబర్ 2025 వరకు "అంతర్జాతీయ వినికిడా లోప దివ్యాంగుల వారం (ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ డెఫ్ పీపుల్)"ను పాటించడంతో పాటు సెప్టెంబర్ చివరి ఆదివారం, అనగా 28 సెప్టెంబర్ 2025 రోజు "అంతర్జాతీయ వినికిడి లోప దివ్యాంగుల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెఫ్ పీపుల్స్ డే)" పాటించడం కూడా జరుగుతోంది. అంతర్జాతీయ వినికిడిలోప దివ్యాంగుల వారం-2025 ఇతివృత్తంగా "సంజ్ఞ భాషా హక్కులు లేకుండా చెవిటి వారికి మానవ హక్కులు సాధ్యపడవు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల్లో వినికిడి లోపం, చెవిటితనం, చెవుడు లేదా బధిర లక్షణాలను గుర్తించి ఆ వర్గాలకు మానవ హక్కుల కల్పనతో పాటు సంజ్ఞ భాషలను నేర్పడం విధిగా జరగాలని ప్రచారం నిర్వహించడం కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 466 మిలియన్ల అభాగ్యుల వినికిడిలోప సమస్యలతో బాధ పడుతున్నట్లు తేలింది. వినిడిలోప సమస్యలు అనుభవిస్తున్న వారిలో 34 మిలియన్ల పిల్లలు కూడా ఉండడం విచారకరం. వినికిడిలోప సమస్యల్లో 60 శాతం నివారించదగినవే. నేటి డిజిటల్ యుగంలో డిజే మోతలు, శబ్ద కాలుష్య కోరల్లో చిక్కి 1.1 బిలియన్ల యువత వినికిడిలోప విష వలయం బారిన పడుతున్నట్లు తేల్చారు. చెవిటి సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగుల హక్కులను కాపాడడం, ఉచిత విదియను కల్పించడం, సంజ్ఞ భాషలను నేర్పడం, జీవనోపాధులు కల్పించడం, వినికిడి పరికరాలను పంపిణీ చేయడం, వృత్తి ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, వారి కుటుంబాలకు చేయూత ఇవ్వడం, దివ్యాంగులను గౌరవించడం, క్రీడల్లో ప్రోత్సహించడం, పలు ఉత్సవాల్లో భాగస్వామ్యం కల్పించడం, పలు రంగాల్లో రాణించిన వారిని సన్మానించుకోవడం లాంటి చర్యలు నిరంతరం కొనసాగాలి. దివ్యాంగులు 21 రకాలుగా ఉన్నారు. భారత్‌లో 2.21 శాతం జనాభా దివ్యాంగుల వర్గంలో ఉన్నారు. వీరిలో 56 శాతం వరకు పురుషులు, 44 శాతం మహిళలు ఉన్నారు. భారతీయ దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామాల్లోనే నివసిస్తున్నారు అంగవైకల్య జనాల్లో 20 శాతం నడవలేని వారు, 19 శాతం దృష్టిదోషం ఉన్న వారు, 18 శాతం ఇతర వైకల్యాలు ఉన్న వారు, 8 శాతం బహు విధ వైకల్యాలతో బాధ పడుతున్న అభాగ్యులు ఉన్నారు. దివ్యాంగుల్లో 42 శాతం వరకు వివాహాలకు దూరంగా దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంగవైకల్య వర్గాల్లో 36 శాతం మాత్రమే ఉద్యోగ ఉపాధులు పొంది ఉన్నారు. దివ్యాంగుల్లో 62 శాతం పురుషులు, 42 శాతం స్త్రీలు మాత్రమే అక్షరాస్యతను కలిగి ఉన్నారు. వీరిలో 8.5 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అంగవైకల్యం పుట్టుకతో లేదా ప్రమాదాలు, అసంబద్ధ జీవనశైలి పాటించడంతో రావచ్చు. అంగవైకల్యం ఎలా సంభవించినా వారి బాధలు మాత్రం వర్ణనాతీతం. సాధారణంగా వినికిడి లోపంతో మాట్లాడలేక పోవడమనే సమస్య కూడా ఇమిడి ఉంటుంది. చెవిటి వ్యక్తులు సమాజంతో మమేకం కావడంలో ఇబ్బందులు, విద్యా సమపార్జన సమస్యలు, సంభాషణా సామర్థ్య ఇక్కట్లు లాంటివి ఎదురు అవుతాయి. దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శిస్తూ, చేయి చేయి కలిపి, సాధారణ జనజీవన స్రవంతిలో కలిసి పోయే విధంగా ఆదరిద్దాం, గుండెల్లో పెట్టి చూసుకుందాం.


# టారిఫ్ ఎఫెక్ట్... వేగంగా ఇండియా అడుగులు

భారత్‌పై టారిఫ్‌లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్‌కు షార్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవీ భారత్‌ను మాన్యుఫాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్‌సీపీఎల్ కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది. అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్‌తోపాటు, ఎల్ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్‌లు కూడా ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడను న్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయ నున్నాయి. కర్నూల్‌లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడ తాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి.మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోడీ ప్లాన్ చేస్తున్నాడు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానూఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల్లో జోష్ నింపిన మాజీ మంత్రి కేటీఆర్

**ఆమంగల్ పట్టణాన్ని గులాబీ మయంగా మార్చిన ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్లు రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు గత 20 నెలలుగా ఆమనగల్లులో మండల అధ్యక్షుడు అర్జున్ రావు తన వ్యాపారాలకే అధిక ప్రాధాన్యతనిస్తూ మండలంలో పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కానీ ఆమనగల్లు మండల మున్సిపాలిటీ కార్యకర్తల్లో తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆదివారం జోష్ నింపారు. హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి పై ఎక్కడ చూసినా గులాబీ జెండాలతో పట్టణం కేసీఆర్ ఏ మళ్లీ రావాలని అంటున్నారు తెలంగాణ పల్లెల్లోనా నినాదాలతో మారు మోగించారు. ఆదివారం మధ్యాహ్నము అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జనగర్జన బహిరంగ సభకు బయలుదేరిన మాజీ మంత్రి కేటీఆర్ కు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సుమారు కిలోమీటర్ మేర రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేస్తూ కార్యకర్తలకు ప్రజలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ కు ఘనస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో,మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, నిరంజన్, శంకర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీను నాయక్, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.



# శాకాంభరీదేవి అవతారంలో దుర్గా మాత అమ్మవారు






## అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన జూలూరి రమేష్ బాబు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి పట్టణ పరిధిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏడవరోజు శాకాంభరీ దేవిగా అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో జూలూరి రమేష్ బాబు దంపతులు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.వారితోపాటు భక్తులు పాల్గొన్నారు జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ ఏడవ రోజు శాకాంబరీ దేవి అవతారంలో దుర్గ మాత వేదాలను దొంగిలించడం వల్ల భూమిపై కరువు ఏర్పడింది అప్పుడు దేవి పండగ రూపంలో వచ్చి, భూమికి తిరిగి పోషణను అందించింది, దీంతో ఆమె శాకంబరి ఆహారం యొక్క దేవతగా మారింది అని ఆమె రూపాన్ని మహాదేవిగానిస్తారు మరియు హిందూమతంలో దుర్గాదేవిగా గుర్తించబడింది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నవరాత్రుల కమిటీ అధ్యక్షులు గద్దె రవికుమార్, వాస శేఖర్, అప్పాయిపల్లి శ్రీను, సంబు ముత్యాలు, పాపిశెట్టి ప్రసాద్, కంది ప్రవీణ్, నితిన్, కల్వ కిషోర్, శివ రాఘవేందర్, జూలూరి వీరేష్ తదితరులు ఉన్నారు.

## తలకొండపల్లి జడ్పిటిసి బరిలో ఉంటా

**యువ నాయకుడు ఉప్పనమోని తిరుపతి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి జెడ్పిటిసి స్థానం బీసీ జొన్నలు రావడంతో తలకొండపల్లి గ్రామానికి చెందిన ఉప్పెనమోని తిరుపతి బరిలో ఉంటున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో యువజన కాంగ్రెస్ విభాగంలో చురుకైన పాత్ర పోషించి తలకొండపల్లి మండలానికి పలు సేవా కార్యక్రమాలు అందించిన నాకు ప్రజలు తప్పకుండా విజయం సాధించే దిశలో నడుపుతారని తిరుపతి అన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ కార్యకర్తలకు ధైర్యం చెప్పే నాయకుడని పేరుగాంచిన తనను ప్రజల మంచి కోరే వ్యక్తిత్వం చిన్ననాటి నుండి రాజకీయం పైన మక్కువతో ప్రజలకు సేవ చేయాలను ఉద్దేశంతో తలకొండపల్లి జెడ్పిటిసి బరిలో ఉంటానని తిరుపతి తెలిపారు.

## శ్రీ కాత్యాయని దేవిగా దుర్గమ్మ

అగ్నిధారన్యూస్'





**'(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు దుర్గమ్మ శ్రీ కాత్యాయిని దేవిగా అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన ఓమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అర్చకులు మల్లికార్జున స్వామి సంగమేశ్వర స్వామి కాత్యాయని అష్టోత్తర శతనామావళి పారాయణ, లలిత సహస్రనామ పారాయణ గాయత్రి మంత్ర పారాయణ చేశారు శ్రీ మాత్రే నమః అంటూ అమ్మవారిని స్తుతించారు వేదమంత్రాలతో కాత్యాయని అమ్మవారికి కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

# తలకొండపల్లి మండల కేంద్రంలో కబడ్డీ వాలీబాల్ పోటీలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దసరా స్పోర్ట్స్ స్పెషల్ క్యాంప్ ను నిర్వహిస్తున్న రంగారెడ్డి జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తలకొండపల్లి గ్రామానికి చెందిన వాలీబాల్ కోచ్ పీఈటి దుర్గపురం పాండు మరియు కబడ్డీ కోచ్ పెరుమాండ్ల శ్రీశైలం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు తమ వంతుగా ఆటలలో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా వారికి మెలకువలు నేర్పించి ఉత్తమ ఆటగాలుగా తీర్చిదిద్దాలనే ఒక దృఢ సంకల్పంతో తమ వంతుగా కృషి చేస్తున్నారు కావున ఆటలపై మక్కువ ఉన్న గ్రామాలలో ఉండే విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ తెలియజేస్తూ ఆటలలో మీ ప్రతిభను కనబరిచి మీ యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలరని కోరుకుంటు నేటి ఈ కంప్యూటర్ కల్తీ యుగంలో ఆహార పోషకాహార విటమిన్ల లోపం వల్ల ఎంతోమంది ఆరోగ్య సమస్యల వల్ల సతమతం అవుతున్నారు ఏహాస్పిటల్ ఏడాక్టర్ దగ్గరికి వెళ్లిన వాళ్లు చెప్పే ఒకే ఒక్క బెస్ట్ మెడిసిన్ సర్వరోగ నివారణ వ్యాయామం కాబట్టిబీపీ షుగర్ డయాబెటిస్,హార్ట్ఎటాక్ మొ రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయం సాయంత్రం ఆటలు వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా ఎముకలు కండరాలు దృఢంగా బలంగా తయారవుతారు కావున తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఆటలు కూడా ఆడే విధంగా ప్రోత్సహించాలి అని కొనియాడారు

# గిరిజన ఆశ్రమ హాస్టల్ వర్కర్స్ కి పర్మినెంట్ చేయాలి

**రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ కి వినతి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఉదయం గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ తాలూకా ఇంచార్జి పులిజాల పరశురాముల మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు 212 జీ.ఓ ను సవరించి 2014 నాటికీ ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు కూడా మంజూరు చేయాలని అన్నారు. పూర్తి కాలం పనిచేస్తున్న వర్కర్లకు పూర్తిగా వేతనాలు చెల్లించాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారికి ఐదు లక్షల తగ్గకుండా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మబ్బు సాయన్న, నేరటి మల్లేష్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్స్ అలివేల, బుజ్జి, యాదమ్మ, బాలకిష్టమ్మ, నర్సమ్మ, పద్మ, జానకమ్మ, నీల, రుకున్నమ్మ, రవి. ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన బుద్ధుల బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్ టిసి మండల అధ్యక్షుడు మాదారం శ్రీనివాస్ గౌడ్, యువసేన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాల్వాది నాగరాజు, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, మాజీ వార్డు మెంబర్ డోరటి చంద్రశేఖర్, దుబ్బ రాజు, దుబ్బ జంగయ్య, ఏకుల వర్షిత్, దుబ్బ బిట్టు,ధ్యాప నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్ జన గర్జన కు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అచ్చంపేట నియోజకవర్గంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన గర్జన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా వస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు బయలుదేరిన వెల్దండ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిల్లి శ్రీను, మల్లేష్, మహేష్, బాలకృష్ణ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగర్జన కు బయలు దేరిన వెల్దండ బిఆర్ఎస్ నాయకులు

**జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన గోలీ శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చలో అచ్చంపేట జన గర్జనకు బయలుదేరడం జరిగింది. వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిసభ్యురాలు విజిత రెడ్డి, ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు సింగల్ విండో డైరెక్టర్ నాగుల్ నాయక్, మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచులు పొనుగోటి వెంకటేశ్వరరావు, కుప్పగండ్ల శేఖర్, అంజి నాయక్, మాజీ ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య, నీరటి రాములు, నిరంజన్ భీమయ్య గౌడ్, ఉప సర్పంచులు జంగిలి నిరంజన్, నరసింహ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గండికోట రాజు, జంగిలి యాదగిరి, జంగిలి ఆనంద్, ప్రవీణ్, సత్యనారాయణ, కృష్ణయ్య, కొండల్, నరేష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాల్లో జెఎస్ డాన్స్ విద్యార్థినీలు

**ప్రత్యేక ఆకర్షణకు నిలిచిన భరతనాట్యం**

**నాట్య గురువులను సన్మానించిన ఆలయ కమిటీ నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు బతుకమ్మ కోలాటం భక్తి శ్రద్దలతో భజనలతో పూజించడం జరుగుతుంది. అందులో భాగంగానే సంస్కృతిక కార్యక్రమాలు కూడా జేఎస్ డ్యాన్ స్టూడియో కల్వకుర్తి వారిచే చక్కటి నృత్య ప్రదర్శన ఇచ్చారు. చిన్నారులు చేసిన భరతనాట్య నృత్యం కన్నుల పండుగలాగా అందరిని ఆకట్టుకునే విధంగా వచ్చిన భక్తులను ఆకర్షించే విధంగా చక్కటి నృత్యం చేశారు. ఇందులో భాగంగానే నృత్యం చేసిన చిన్నారులకు శాలువాతో సన్మానం మెమొంటోతో సత్కరించారు. వీరికి డాన్స్ శిక్షణ ఇచ్చిన మౌనిక రెడ్డిని. డాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ జేఎస్ స్టూడియో అధినేతను. ఆలయ ట్రస్ట్ సభ్యులు సన్మానించారు మేమంటే సత్కరించారు. అడుగంటి పోతున్న కళ్ళను వెలుగుతీస్తూ గత 20 సంవత్సరాల నుంచి కల్వకుర్తిలో నిత్యం ఎన్నో కార్యక్రమాలు చేయడంతో పాటు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన జేఎస్ డ్యాన్స్ స్టూడియో ద్వారా ఇలాంటి కార్యక్రమాలు తిలకించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధినేత జూలూరి రమేష్ బాబు. రవి. శేఖర్. ప్రవీణ్. రేవంత్ నితిన్ సంబు తరుణ్ పూలగిరి కిరణ్ ప్రసాద్ మహిళా భక్తురాల్లో మహిళలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుందిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నారం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..

# ఆయన చూపు సజీవం..!

- అనారోగ్యంతో కోటగిరి లక్ష్మయ్య మృతి
- నేత్రదానం చేసిన కుటుంబం
- అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** ఆయన మరణించినా.. చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరి దేహంలో ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు నేత్రదాత కుటుంబం. పెద్దపెల్లి జిల్లా కమాన్పూర్ గ్రామంలో నివసించే వడ్రంగి కోటగిరి లక్ష్మయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతుని కుమారులకు సదాశయ బాధ్యులు లక్ష్మణ్ అవగాహన కల్పించారు. స్పందించిన కుమారులు కోటగిరి రాజయ్య, కోటగిరి కొమురయ్య ,కోటగిరి సదయ్య, కోటగ కోటగిరి రాము నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని భార్య శంకరమ్మ కుమారులు, కోడళ్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, కమాన్పూర్ మండల అధ్యక్షులు చారి ,జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి అభినందించారు. లక్ష్మయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి

**134 కోట్లతో అభివృద్ధి పనులు**

**ప్రారంభించిన మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో 134 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ముందుకెళ్తాందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు దామోదర్రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డా. వంశీకృష్ణ, డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కొండారెడ్డిపల్లి అభివృద్ధి కమిటీ చైర్మన్, కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కలిసి పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, మాట్లాడుతూ తెలంగాణ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకాటి శ్రీహరి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉన్న మా ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య సేవలు, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామం దేశంలోనే ఓ ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంది. ఇటీవల గ్రామంలోని 516 గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు అన్నింటికీ సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామం విద్యుత్ స్వావలంబన సాధించిందని, కొండారెడ్డిపల్లి గ్రామ సౌర విద్యుత్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.10.53 కోట్లు. అందులో రూ.7.96 కోట్లతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేశారు. రూ.2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించారు. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో స్వాతంత్ర్యం కల్పించడమే కాదు, అదే సమయంలో ఆర్థిక ఆదాయాన్ని కూడా గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించారు. పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రభుత్వ భవనాలకు కూడా సోలార్ ఏర్పాటు, విద్యుత్ బిల్లుల లేకుండానే జీవిత జీవన విధానం, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ఆదాయం రెండింటికీ దోహదం ఈ కార్యక్రమం పునరుత్పత్తి శక్తికి ప్రాధాన్యతనిచ్చే దిశగా రాష్ట్రస్థాయిలోని ప్రథమంగా కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మార్గనిర్దేశం చేస్తుందని మంత్రులు తెలిపారు. ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ప్రతి కె డబ్లు కు సగటుగా 120 యూనిట్లు వస్తాయి. ఇంటి వినియోగం తర్వాత మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. యూనిట్‌కు రూ.5.25 చెల్లించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ లబ్ధిదారులతో ఒప్పందం కుదుర్చుకుంది. సెప్టెంబర్ నెలలో మొత్తం గ్రామం నుండి సుమారు ఒక లక్ష యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపారు. దీంతో ఒక్క నెలలోనే గ్రామస్తులు కి సుమారు రూ.5 లక్షల ఆదాయం సమకూరిందని మంత్రులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ఏర్పాట్ల తో పాటు, విద్యార్థులకు నైపుణ్యమైన వైద్య విద్యను అందించడంతోపాటు ప్రతి జిల్లాలో దయాబెటిస్ నుండి క్యాన్సర్ వరకు చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా దయాలసిస్ కేంద్రాలు ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన గంట గోల్డెన్ అవర్ లోపు వైద్యం అందించే విధంగా తెలంగాణవ్యాప్తంగా ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రులు పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, క్యాన్సర్ నివారణకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు.తెలంగాణలో నైపుణ్యమైన యువతను తీర్చిదిద్దాలని ఉద్దేశంతో 65 ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సమూలంగా మార్చి ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యం కలిగిన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో గత ఏడాది ఇదే ప్రాంగణంలో ఏటీసీలకు పునాదులు వేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 65 ఏటీసీలకు అదనంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో మరో 51 ఏటీసీలను ప్రారంభిస్తాం. ఈ 116 ఏటీసీలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాయి.రాష్ట్రంలోని ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఒక్కో ఏటీసీ కేంద్రానికి 45 కోట్ల రూపాయలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. నైపుణ్యం పెంచుకోవడానికి ప్రభుత్వం అన్ని అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవాలని మంత్రులు యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి జిల్లాలో పాల శీతలీకరణ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా రైతులు పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులు సూచించారు.పాల ఉత్పత్తుల ద్వారా అనేక లాభాలతో పాటు అధిక మొత్తంలో లాభాలు పొందవచ్చని తెలిపారు. లాభదాయకమైన ఆదాయ వనరులుగా పాడి పరిశ్రమ రూపాంతరం చెందిందని, గ్రామీణ ప్రాంతంలోని రైతులు పాడి పశు వులనుపెంపొందించుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం 2025 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ మద్ధతుతో 2.50 కోట్ల రూ?లు ఖర్చు చేసి బియంసియు కొండారెడ్డిపల్లి సామర్థ్యాన్ని రోజుకు 13,000 లీటర్ల నుండి 30,000 లీటర్లకు పెంచారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో రోజుకు 30,000 లీటర్ల పాల సేకరణ చేసే మోడల్ బియంసియు లలో మొట్టమొదటి బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ మన బియంసియు కొండారెడ్డిపల్లి మాత్రమే. అదేవిధంగా ఆదునిక ప్రమాణాలతో ప్రయోగశాల పరికరాలు మరియు ఇతర పనులకు మరో 1.05 కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రులు తెలిపారు.మొత్తం 134 కోట్ల రూపాయల వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టబడ్డాయి. వీటిలో భాగంగా 6 కోట్ల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు కొత్త సముదాయ భవనాల నిర్మాణాలు, 30 లక్షల రూపాయలతో పాల సేకరణ కేంద్రం, 30 లక్షల రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 30 వేల లీటర్ల సామర్థ్యంతో ఆధునిక పరికరాలతో పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభించబడ్డాయి. 20 లక్షల రూపాయలతో 10 సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు, 1 కోటి 30 లక్షల రూపాయలతో సోలార్ వీధి దీపాల ఏర్పాట్లకు శంకుస్థాపనలు చేశారు.10 లక్షల రూపాయలతో పశువైద్యశాల కంపౌండ్ వాల్ మరియు భవన బ్యాలెన్స్ పనులు, 85 లక్షల రూపాయలతో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ నిర్మాణం, 7 కోట్ల రూపాయలతో 6 కిలోమీటర్ల రహదారి డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు, 20 లక్షల రూపాయలతో 7 కిలోమీటర్ల పరిధిలో 30 వేల మొక్కల అవెన్యూ ప్లాంటేషన్ పనులు ప్రారంభించబడ్డాయి.అలాగే 25 లక్షల రూపాయలతో అంగన్‌వాడీ కేంద్రం, 5 కోట్లు 50 లక్షల రూపాయలతో కొండారెడ్డిపల్లి రాంనగర్ బిటి రహదారి, 50 లక్షల రూపాయలతో డ్వాక్రా భవనం, 35 లక్షల రూపాయలతో గ్రంథాలయం భవనం ఫస్ట్ ఫ్లోర్‌లో కల్చరల్ సెంటర్ పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోనే తొలిసారిగా 10 కోట్లు 31 లక్షల రూపాయలతో వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్ కోసం మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు.50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ సెంటర్ నిర్మాణం, 55 కోట్ల రూపాయలతో కొండారెడ్డిపల్లి గేట్ నుండి పోల్కంపల్లి గ్రామం వరకు రహదారి మెరుగుదల పనులు భూసేకరణతో సహా కొండారెడ్డిపల్లి ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పోల్కంపల్లి వరకు మిషన్ భగీరథ గ్రిడ్ పైప్‌లైన్ పనులు ప్రారంభించబడ్డాయి.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, గ్రామస్థాయి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి బిజెపి నాయకులు.**

**డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి.**



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** మండల కేంద్రంలోని లక్ష్మి పల్లి గ్రామానికి చెందిన మేకల శైలజ మేకల శేఖర్ యాదవ్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో గ్రామానికి చెందిన మేకల శైలజ. మేకల శేఖర్ యాదవ్.(భరత్ రిపోర్టర్ ) ఇంటిలో మంటలు చెలరేగాయి ఇంట్లో ఎవరు లేని సమయంలో మంటలు వ్యాపించి బీరువాలో ఉన్న దుస్తులు ఫర్నిచర్ తినుబండారాలు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. గ్రామస్తులు గమనించి నీటితో మంటలను చల్లార్చి మరింత విస్తరించకుండా మంటలను ఆర్పేశారు అయినప్పటికీ ఇల్లు పూర్తిగా బూడిద కావడంతో కుటుంబం కట్టుబట్టలతో బయటపడింది. ఈ ఘటనపై స్పందించిన మేకల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు దుర్గామాత పూజ కార్యక్రమానికి హోమం చేయడానికి మా దంపతులు వెళ్లడం జరిగిందన్నారు అదే సమయంలో ఇంటి వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం చోటు చేసుకున్నదని తెలిపారు. అలాగే బిజెపి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బిజెపి వనపర్తి జిల్లా నాయకులు డినారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బి. శ్రీశైలం.జిల్లా ప్రధాన కార్యదర్శి. పెద్దిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి. శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వమే కాకుండా పార్టీ తరఫున కూడా సహాయాన్ని అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని కోరారు.

## పుట్టు పంచాల మహోత్సవంలో పాల్గొని చిన్నారులకు ఆశీర్వాదం

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామానికి చెంది న తిరుమణి సంధ్య శ్రీశైలంగౌడ్ పుత్రికా, పుత్రుడుల పుట్టు పంచల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి,పాల్గోని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ ,నాయకులు రమేష్ నాయక్, అబ్దుల్ సమి వహిదోద్దీన్, మనోహర్ రెడ్డి, రవీందర్ గౌడ్ డిఎన్అర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామానికి చెందిన ఉలుపాల మహేశ్వర్ రెడ్డి గారి మాతృమూర్తి సరోజమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారికి ప్రగడ సానుభూతిని తెలియజేయడం జరిగింది, గత నాలుగు రోజుల క్రితం చనిపోయిన అగన్న గారి నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని నాగిరెడ్డి సతీమణిని మంచిగా చూసుకోవాలని కుటుంబ సభ్యులను కోరడం జరిగింది అదేవిధంగా గడ్డం బాలిశ్వరయ్య భార్య గడ్డం యశోదమ్మ గత రెండు రోజుల క్రితం చనిపోవడం జరిగింది వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ ఉమ్మడి వ్యవహారాల ఇన్చార్జి గోవింద్ శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మాజీ సర్పంచులు వెంకట్రామారెడ్డి, కత్తి నరసింహ మాజీ ఉపసర్పంచులు ఆనంద్ యాదవ్ తగరం కురుమయ్య, తలారి వెంకటేష్, ఆటో కుర్మయ్య, చల్ల మధు, ఉదయ్ కుమార్, ఈశ్వర్, ఎల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నంది మధు సూధన్ రెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీపల్లి గ్రామంలో దగ్ధమైన ఇల్లు పరిశీలించిన బీజేపీ నేతలు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** చిన్నంబావి మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మేకల శేకర్ యాదవ్ బంధువుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు తదితరులు ఘటనాస్థలానికి చేరుకొని నష్టాన్ని పరిశీలించారు. నష్టపరిహారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక తాసిల్దార్‌కు సూచించినట్లు నేతలు తెలిపారు. పార్టీ తరఫున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది

**ప్రజాస్వామ్యవాదులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి**




**అగ్ని ధార న్యూస్, ( హైదరాబాద్):** భారత దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఎన్నికల సంఘం, దర్యాప్తు సంస్థలు స్వతంత్రను కలిగి ఉంటేనే ప్రజాస్వామ్యం ప్రాణంతో ఉంటుందని ప్రజాస్వామ్యవాదులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అన్నారు. ఆదివారం రోజున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'ప్రజాస్వామ్యాన్ని రక్షించండి' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్, ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలు పని చేయాలని ఆయన సూచించారు. స్వతంత్ర కమిషన్ ఉంటే ఓట్ల చోరీ జరగదని.. ప్రభుత్వాలు ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలను భయపెట్టి పనులు చేయించుకునే పరిస్థితులు ఉండవని అభిప్రాయపడ్డారు. ప్రజల ఓట్లతో కాకుండా... ఈవీఎంలు విజయాన్ని డిసైడ్ చేస్తున్నాయని, ఈసీ పారదర్శకంగా పనిచేయటం లేదని విమర్శించారు. మత రాజకీయాలు చేస్తూ.. దేశంలో దొంగలురాజ్యమేలుతున్నారని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. పేదవారి కోసం పోరాడిన వారు జైళ్లలో ఉంటున్నారని..చంపిన వారు రాజ్యాన్ని ఏలుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కమ్యూనిటీ సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ చైర్మన్ ఏలేశ్వరం వెంకటేష్ ,సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, ప్రజా సంఘాల నాయకులు పుట్ట రాజన్న, బియ్యాల స్వామి, న్యూ ఇండియా పార్టీ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ విచారణ కు రాకుండా తోక ముడిచిన రియాజ్ అహ్మద్

**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంపై అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు పేలిన హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ను బహిరంగ చర్చకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ కు రావాలని చెప్పినప్పటికీ రాకుండా తోక ముడిచాడని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు మండి పడ్డారు. ఆదివారం ఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో 2009 నవంబర్ 20 న మరియు 2025 సెప్టెంబర్ 25 న జరిగిన ఒప్పంద పత్రాలను వారు తీసుకొని హాజరై మాట్లాడుతూ గని ప్రమాదంలో మరణించిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబు విషయంలో గతంలో ఉన్న అర్హతలకు అదనంగా డిగ్రీ, పీజీ చేసిన వారికి కూడా వర్తింపజేయాలని 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఏఐటియుసి ఒప్పందం చేసుకుంటే, దాన్ని వక్రీకరిస్తూ హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ఏఐటియుసి పై బురద జల్లే విధంగా కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్మిక సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడేది కేవలం ఏఐటియుసి మాత్రమేనని కార్మిక వర్గం గ్రహించాలని వారు పేర్కొన్నారు. హెచ్చెమ్మెస్లొ నాడు పని చేసిన నీ తోటి సహచరులైన మేరుగు రాజయ్య, నారాయణ రెడ్డి, యాదగిరి సత్తయ్య, దశరథం గౌడ్, వీరాస్వామి తదితరులు నీ నియంతృత్వ పోకడలు భరించలేక నేడు ఎక్కడ ఉన్నారో రియాజ్ ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు పేర్కొన్నారు,




నీ యూనియన్ లో పని చేసిన నాయకులను ట్రాన్స్ఫర్లు చేస్తే, చార్జిషీట్ లు ఇస్తే కాపాడుకోలేని నువ్వు, వంద ఏండ్ల చరిత్ర కలిగిన ఏఐటియుసి ని విమర్శించడమంటె ఆకాశం పై ఉమ్మివేసినట్లేనని వారు ఎద్దేవా చేశారు. అంతే కాకుండా మీ స్వంత యూనియన్ కార్యాలయాన్ని కూల్చివేస్తే అడ్డుకోలేని నువ్వు ఏఐటియుసి పై విమర్శలు తగదని వారన్నారు. నాడు నాయిని నర్సింహారెడ్డి ని ముంచినట్టు నేడు కవిత ను కూడా ముంచినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని వారు అన్నారు. ఎక్కడో ఉండి సోషల్ మీడియాలో పోజులకె పరిమితమయ్యారు తప్ప కార్మికుల హక్కుల కోసం పోరాడిన దాఖలాలు ఏనాడూ లేవని వారు పేర్కొన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోకపోతే కార్మికులే తగిన బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా రియాజ్ అహ్మద్ సోషల్ మీడియా లో ఫోజులు మాని, అగ్రిమెంట్లపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తులో తమ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కార్మిక వర్గ సమక్షంలో ప్రత్యక్ష, ప్రతి చర్యలకు పాల్పడతామని వారు హెచ్చరించారు.

ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, అర్జీ వన్, టూ, త్రీ బ్రాంచి కార్యదర్శులు ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నాయకులు మాదన మహేష్,రంగు శ్రీను, బోగ సతీష్ బాబు, ఆకునూరి శంకరయ్య సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, నాయిని శంకర్, బలుసు రవి, గుర్రం ప్రభుదాస్ కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, గౌడిశల నరేశ్, వై.లెనిన్ కండె కీర్తి శేఖర్, పొన్నం రంజిత్, మోటపలుకుల మహేందర్ వెంకటస్వామి, పూరెల్ల శ్రీనివాస్, అగ్గు శ్రీనివాస్, వి.గట్టయ్య పొనగంటి రాజయ్య, వెంకటేష్, సాదరి రమేశ్, కుమారస్వామి అనిల్, దాముక శ్రీనివాస్, వీరస్వామి, బండారి మల్లేష్, పోషం దుగ్యాల తిరుపతి రావు, బండారి క్రాంతి, అమరగొండ పోషం కె.సంపత్, కె.మల్లెశ్, నక్క రమేశ్, గందం శ్రీనివాస్, నరేశ్ శ్రీనివాస రెడ్డి, లక్ష్మయ్య, ధర్మయ్య ఆఫీస్ కార్యదర్శి తొడుపు నూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దగాపడ్డ దళితులారా హక్కులు సాధించ మేలుకోండి

**షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్**

**అగ్ని ధార న్యూస్, (రామగుండం)** ఏజెన్సీ ప్రాంతపు పేరుతో దగా పడ్డ దళితులు హక్కులు సాధించుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం పాకాల కొత్తగూడలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు..ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంత చట్టాలు జీవోలు ఏరుపడటానికి కారణం పెట్టుబడిదారి, పెత్తందారి వ్యవస్థనుండి అట్టడుగు వర్గాలకు విముక్తి పొందడానికి ఏర్పడిన చట్టాలు తప్ప ఎస్సీ కులాల దళితులకు వర్తించవని గుర్తు చేశారు.గిరిజనులకు దళితులకు రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే చట్టం, కమిషన్,బడ్జెట్ ఒకటే పాలకవర్గ ప్రభుత్వాలు కుట్ర పూరితంగా దూరం చేశారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలు ఎస్సీలకు ఎందుకు వర్తించవనిప్రభుత్వాలపై ధ్వజమెత్తారు.ఎస్సీ కులాలకు రాజ్యాంగం కల్పించిన విద్యా, ఉద్యోగ,సంక్షేమ,రాజకీయ పరమైన రిజర్వేషన్ తో పాటు,



నివాసముంటున్న ఇంటిపై,సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతం పేరుతో హక్కుల కోల్పోతున్న దళితులంతా పార్టీలకు సంఘాలకు అతీతంగా ఐక్యంగా పోరాడి అంబేద్కర్ సాధించిపెట్టిన రిజర్వేషన్ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన మిడతపల్లి యాకయ్య,నిర్వహించగా షెడ్యూల్డ్ కులాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,గుగ్గిళ్ళ వీరన్న, పాకాల కొత్తగూడా మండల కన్వీనర్ జిమ్మిడి వెంకన్న, కో కన్వీనర్ ప్రస్తం ఎల్లయ్య,ప్రేమ్ సాగర్,గుగ్గిళ్ళ వెంకన్న,సురేష్, పసుల గట్టయ్య,జిమ్మిడి శ్రీనివాస్ లను ఈ కమిటీలో ఎన్నుకున్నారు.

# ఖనిలో అక్టోబర్ 5న అలాయ్ బలాయ్

## సామాజిక సమరసత వేదిక

## కన్వీనర్ క్యాతం

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్ లో అక్టోబర్ 5న అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు సామాజిక సమరసత ఐక్యవేదిక కన్వినర్ క్యాతం వెంకటరమణ తెలిపారు.ఆదివారం గోదావరిఖని మేదరి సంఘ భవనంలో సామాజిక ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ 13సంవత్సరాలుగా దసరా సందర్భంగా నిర్వహిస్తున్న అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,దసరా పండుగ రోజు పాలపిట్టను చూడడం జమ్మి ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటు అలాయ్ బలాయ్ తీసుకోవటం సాంప్రదాయంగా వస్తుందని అస్పృశ్యత అంటరానితనం అనే సామాజిక వివక్షతలను రూపుమాపడమే అలాయ్ బలాయ్ ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రమణ విజ్ఞప్తి చేశారు.అలాయ్ బలాయ్ ఆహ్వానసమితి అధ్యక్షులుగా రాయమల్లు ఆహ్వాన సమితి అధ్యక్షులుగా బండారి రాయమల్లును ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆహ్వాన సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా కోడూరి రమేష్,మాదారపు వెంకట్రావు,నట రాజశేఖర్,రాజయ్య,బొంకురి మధు పాతుపెల్లి రవి యాదవ్,వంగ శ్రీనివాస్,రాంటెంకి శ్రీనివాస్ బూడిద మహేందర్ దుబాసి బొందయ్య



కార్యదర్శులుగా రెడ్డి భాస్కర్ కుర్మ శ్రీనివాస్,అరెకటిక రాము అంశాల వీరేశం దండు మల్లేష్,జక్కుల నారాయణ,బెస్త రాజలింగం సోగాల వెంకటి,రెల్లి భూలోకం,రాగుల రవీందర్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వరశర్మ, ముస్కుల భాస్కర్ రెడ్డి,రఘసింగ్,వైష్ణవ నరేష్,మాలెంమధు ఎన్మగాండ్లమదునయ్య తిరుపెల్లి ఐలయ్య,నాగరాజు మేరు, తూర్పటి సమ్మయ్య,బుక్క వెంకన్న,కుర్మ సాంబయ్య,సార్ల తిరుపతి,కోయ సమ్మన్న లను ఎన్నుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయదుందుభి మోగిస్తోంది

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయదుందుభి మోగించబోతోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.అచ్చంపేటలో కె.టి.ఆర్ ప్రజాగర్జన సభకు ఆయన వందలాది వాహనాలతో భారీ కాన్వాయ్‌లో నేతలు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ జెండాలు ఊపుతూ ర్యాలీగా అచ్చంపేట సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని అన్నారు. కె.టి.ఆర్ సభకు స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజల గుంపులు దీనికి నిదర్శనమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా దారితీస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాకారంతో మృతుల కుటుంబకు ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో దేశమోని లక్ష్మమ్మ,మరియు నకినామోని నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతు గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది.గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబ సభ్యులకు సాను భూతి తెలుపుతూ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ,ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు గొడుగు చంద్రశేఖర్, నరేష్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్, తాంద్ర తిరుపతి, గంజి రమేష్, కిషోర్, సత్యపాల్, ఆంజనేయులు, సురేష్, ఓర్స్ యాదగిరి, చింతకాయల లక్ష్మయ్య, పలుసా శ్రీకాంత్, కుమారి వెంకటేష్,రమేష్ ఉన్నారు.

## అండమాన్ లో ఆయిల్ ఇండియాకు జాక్‌పాట్




**న్యూఢిల్లీ:** అండమాన్ తీర ప్రాంత సముద్ర గర్భంలోనూ సహజ వాయువు (గ్యాస్) నిక్షేపాలు బయట పడుతున్నాయి. అండమాన్ దీవుల తూర్పు ప్రాంతంలో తీరానికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్రంలో ప్రభుత్వ రంగ కంపెనీ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్)కి సహజ వాయువు నిక్షేపాల జాడ లభించింది. ఈ ప్రాంతంలో తవ్విన ఒక అన్వేషణాత్మక బావిలో 295 మీటర్ల లోతులో గ్యాస్ నిక్షేపాల జాడ లభించినట్లు ఓఐఎల్ వెల్లడించింది. అయితే ఈ బావి నుంచి రోజుకు ఎంత మొత్తంలో గ్యాస్ లభించే అవకాశం ఉందనే విషయంపై కంపెనీ ఇంకా ఒక అంచనాకు రాలేదు. నిర్ణీత 2,650 మీటర్లు తవ్వితే గానీ దీనిపై ఒక అంచనాకు రాలేమని అధికార వర్గాలు చెప్పాయి. ఆంధ్రప్రదేశ్, కాకినాడలోని లేబొరేటరీలో జరిపిన పరీక్షలో ఈ గ్యాస్‌లో 87 శాతం వరకు మిథేన్ ఉన్నట్టు తేలినట్టు ఆయిల్ ఇండియా తెలి పింది. అండమాన్ దీవులకు సమీపంలో మయన్మార్, ఇండోనేషియా తీరాల్లో ఇప్పటికే భారీ చమురు, గ్యాస్ నిక్షేపాలు బయటపడ్డాయి. దీంతో అండమాన్, నికోబార్ దీవులు, వాటి తీర ప్రాంతంలోనూ భారీగానే చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇటీవల వెలువడిన 'ఇండియా హైడ్రోకార్బన్ రిసోర్స్ అసెసమెంట్ స్టడీ' నివేదిక ప్రకారం చూసినా, ఈ ప్రాంతంలో దాదాపు 37.1 కోట్ల టన్నుల చమురుకు సమానమైన చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జీసీ, ఓఐఎల్ కంపెనీలు రూ.3,200 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత సముద్ర జలాల్లో చమురు, గ్యాస్ నిక్షేపాల కోసం అన్వేషణ ప్రారంభించాయి. కాగా కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి కూడా అండమాన్ ప్రాంతంలో భారీగానే చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందని ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే.

## అక్కడ బంగారం ధర రూ.2.23 లక్షలు..!

ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్ కు 3,759 డాలర్ వద్ద ట్రేడవుతోంది. భారత్‌కు సరిహద్దున ఉన్న నేపాల్‌లోనూ బంగారానికి మంచి డిమాండే ఉంటుంది. దీంతో ఇక్కడ బంగారం ధర ప్రస్తుతం టోలాకు (11.66 గ్రాములు) రూ.2,23,200 (నేపాలీ రూపాయలు) లకు చేరింది. భారత రూపాయితో పోలిస్తే నేపాలీ రూపాయి విలువ తక్కువగా ఉంటుంది. ఒక్క భారత రూపాయి 1.6 నేపాలీ రూపాయలకు సమానం. ఇక భారత్ విషయానికి వస్తే బంగారం ధరలు గత వారం రోజులుగా స్థిరమైన పెరుగుదలను చూశాయి. కాలానుగుణ డిమాండ్, స్థూల ఆర్థిక అనిశ్చితి కారణంగా విస్తృత జాతీయ, ప్రపంచ ధోరణికి అనుగుణంగా పసిడి ధరలు ఎగిశాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలు సహా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ .11,548 వద్ద ఉంది. ఇది వారం క్రితం ఉన్న రూ .11,215 తో పోలిస్తే రూ .333 పెరిగింది. అంటే తులానికి (10 గ్రాములు) రూ.3300 పెరిగి రూ.1,15,480 కి చేరింది. మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.305 పెరిగి రూ.10,280 నుంచి రూ.10,585కు చేరుకుంది. వారం రోజుల్లో తులం బంగారం ధర ఏకంగా రూ.3050 పెరిగి రూ.1,05,850 లకు ఎగిసింది.

# పాలకులు మతాలను ప్రోత్సహిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు

**కుల మత రహిత సమాజం కోసం ఐక్యంగా పోరాడుదాం**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** పాలకులు మతాలను ప్రోత్సహిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నరు, మనమంతా కుల మత రహిత సమాజం కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఆదివారం సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) ఆధ్వర్యంలో కుల నిర్మూలన వ్యతిరేక సభ గోదావరిఖనిలో ఆదివారం జరిగినది. ఈ కార్యక్రమానికి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను153 అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయి అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,సావిత్రిబాయి పూలే, పెరియర్ రామస్వామి, చిట్యాల ఐలమ్మ లను స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు మన భారత దేశంలో వర్ణవ్యవస్థలో కానీ, దాని వారసురాలుగా ఉన్న కుల వ్యవస్థలో కానీ, పాత వర్గ దోపిడి వ్యవస్థలు మారి, కొత్త దోపిడీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిసూద్ర (దళిత) కులాలుగానే చూడబడుతున్నాయని ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్వాతంత్రులుగా గాని, యజమానులుగా కానీ వీళ్లు లేదని శాశ్వత నిషేధాలు లేవని. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమే వర్ణవ్యవస్థ అని అన్నారు. కుల రాకాసిని కూకటివేళ్లతో నిర్మూలించగలిగినప్పుడే కుల వ్యవస్థ పోతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున్నచోట పోటీ చేసేందుకు పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు గాను స్థానిక సంస్థల ఎన్నికలను ఉపయోగించుకోవాలని పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతర్గాము మండలంలో మెజార్టీ స్థానాలలో పోటీ చేసి గెలుపు దిశగా ఉండే విధంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఐక్యంగా కృషి చేయాలని, ప్రశ్నించే గొంతులను, పోరాడే శక్తులను ఎన్నికల్లో గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ , జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఈసంపల్లి రాజేందర్ , గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాములు, కలువల రాయమల్లు, చిలుక రాజు, అరుణోదయ ఓదెలు, నాని, రాజయ్య, సారంగపాణి,తదితరులు. పాల్గొన్నారు

# ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే అడ్డుకోకుండా రేవంత్ రెడ్డి ఇంట్లో దాక్కున్నాడు

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ భాహిరంగ సభ**

**మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ నవీన్**

**ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాసరెడ్డి రెడ్డి,ఉప్పల వెంకటేష్**

**ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అచ్చంపేట 'జన గర్జన' సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే రేవంత్ రెడ్డి, పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 70 వేల కోట్లతో ఆల్మట్టి డ్యాం ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కాంగ్రెస్ కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత విధానాలను ఆయన ఎండగట్టారు. ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యాం నిరుపయోగంగా మారతాయని కేటీఆర్ హెచ్చరించారు. రాజోలిబండ కోసం 2001లో కేసీఆర్ పాదయాత్ర చేసినప్పుడు సుంకేసుల తూములను బాంబులతో పేలుస్తామన్న రాయలసీమ ఎమ్మెల్యేకు, వెయ్యి బాంబులతో మొత్తం బరాజ్‌ను తునాతునకలు చేస్తామని కేసీఆర్ ధీటుగా బదులిచ్చారని గుర్తుచేశారు. అలాంటి దమ్ము, తెగువ రేవంత్ రెడ్డికి లేవా అని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ, ఇక్కడ ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కర్ణాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి నల్లమల్ల పులి కాదని, ఆయనో నల్లమల్ల నక్క అని ఎద్దేవా చేసిన కేటీఆర్, కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్ఎస్ హయాంలో 90% పూర్తైనపాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనపెట్టిండన్నారు. మిగిలిన 10% పనులను పూర్తి చేయడం లేదని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తో అచ్చంపేటనియోజకవర్గంలోని 90 వేల ఎకరాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు నీళ్లిచ్చిందన్న కేటీఆర్, మరో 70 వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు 1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కూడా మంజూరు చేసిందన్నారు. అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్, రేవంత్ రెడ్డి తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. అత్తకు రూ.4000, కోడలికి రూ.2,500 ఇస్తానని చెప్పి కుటుంబాల్లో చిచ్చుపెట్టారని, వృద్ధులకు రూ.4000 పెన్షన్ ఇవ్వకుండా రెండు నెలలు ఎగ్గొట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కల్యాణలక్ష్మి కింద 8 లక్షల మంది ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి 8 లక్షల తులాల బంగారం బాకీ పడ్డారని చెప్పారు. దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.44 వేలు బాకీ ఉన్నారని తెలిపారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతిలోని బ్రహ్మాస్త్రమని అన్నారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5000 ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయిన తెలంగాణ ప్రజలు నేడు గోస పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కనుమరుగైన యూరియా బస్తాల క్యూ లైన్లు మళ్లీ వచ్చాయని, లైన్లలో నిలబడి రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారనివిమర్శించారు. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్-బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు చేసి, నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరాక ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారిఅవగాహనకు నిదర్శనమని అన్నారు. ఈ రెండు పార్టీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.



రేవంత్ రెడ్డి తన పిచ్చి చేష్టలతో, దిగజారిన భాషతో తెలంగాణ పరువు తీస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒకరోజు పేద రైతుబిడ్డ అని, మరోరోజు పోలీస్ పటేల్ మనవడినని చెప్పే రేవంత్ రెడ్డిలో ఒక అపరిచితుడు ఉన్నాడని ఎద్దేవా చేశారు. గుడ్లు పీకి గోటీలాడుతా', 'పేగులు తీసి మెడలో వేసుకుంటా' అంటూ ఆయన మాట్లాడుతున్న భాష చూస్తే అసహ్యం వేస్తుందన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూ తెలంగాణ పరువును బజారు కీడుస్తున్నారని, హామీలపై నిలదీస్తే 'నన్ను కోసుకు తింటారా?' అని మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. మాట తప్పిన రేవంత్ రెడ్డిని ఎన్నికల్లో రాజకీయంగా బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, అడ్డగోలు మాటలతో తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ సర్కార్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అచ్చంపేటలో ఎవరో పార్టీ వీడారని బాధపడాల్సిన అవసరం లేదని, ప్రజల అభిమానం ఉన్న నాయకుడిని కేసీఆర్ త్వరలోనే పంపిస్తారని భరోసా ఇచ్చారు. తిరిగి కేసీఆర్ సీఎం కావాలంటే అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు బయలుదేరిన కేటీఆర్‌కు దారి పొడవునా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం,మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు నాగుల నాయక్,మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు,శ్రీశైలం,విజిత రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దసరా పండుగను పురస్కరించుకుని పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ


**పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన పలువురు పారిశుద్ధ కార్మికులకు ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సంయుక్తంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి హాజరై దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పండగలను నిర్వహించాలంటూ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు, అదే విధంగా డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహాదారులు అనంత రాములు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి శంకర్ రెడ్డి, సభ్యులు తాటి కిరణ్, చంద్రయ్య, వెంకటేష్ చారి, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీ, శ్రీలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో దేవీ నవరాత్రుల సందర్భంగా జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రోజు పూజా కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మరియు అమల దం పతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిం చినారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ అమలా ముదిరాజ్ పద్మమ్మ మరియు కార్తీక్ ముదిరాజ్ దీపక్ ముదిరాజ్ చైతన్య రెడ్డి సాయి రెడ్డి కిరణ్ యాదవ్ రంజిత్ గుప్తా అర్జున్ భావేష్ కుమార్ గోలు వంశీ మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించినారు

## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నరం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి , 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ :** 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ - 2 కి చెందిన ఎడ్విన్ పింటో (46), 125 - గాజుల రామారం డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివాసం ఉండే జెంగలి బేతమ్మ భర్త నాగేష్ (38) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి జెంగలి బేతమ్మ కు (2,40,000/- రూపాయలు), ఎడ్విన్ పింటో కి (60,000/- రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఆయా డివిజన్ లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నవాబ్ భాయ్, కస్తూరి బాల్ రాజ్, సుంకరి చందు, శివ నాయక్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.